# భారత్-ఆఫ్రికా హెల్త్ సైన్సెస్ సమావేశము (సెప్టెంబర్ 01-03, 2016)

ఆగష్టు 30, 2016

1-3 సెప్టెంబర్, 2016 లలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ICMR) మరియు విదేశాంగ శాఖ సంయుక్తంగా ఒక మూడు రోజుల భారత్-ఆఫ్రికా హెల్త్ సైన్సెస్ సమావేశము న్యూ ఢిల్లీ లోని విగ్యాన్ భవన్ లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2015 లో జరిగిన 3 వ భారత్-ఆఫ్రికా ఫోరం సమ్మిట్ ను అనుసరించి జరుగుతున్నది.

నాలుగు మంత్రాలయాలు అనగా మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మినిస్ట్రీ అఫ్ ఎక్స్టర్నల్ అఫైర్స్, మినిస్ట్రీ అఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ మరియు మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ ల సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమం జరగనున్నది. ఆఫ్రికా దేశాల ఆరోగ్య మంత్రులు, నిపుణులు, మరియు వైద్య రంగముకు సంబంధించిన ముఖ్యమైనవారిని ఈ కార్యక్రమములో పాల్గొనవలసినదిగా ఆహ్వానించడమైనది.

వైద్య రంగములో సామర్ధ్య పెంపుదల మరియు బయో మెడికల్ రీసెర్చ్, వైద్య మరియు ఆరోగ్య నిపుణుల విద్య, వ్యాధి ప్రాధాన్యత మరియు దృష్టి పెట్టవలిసిన పరిశోధన రంగాలు, పారిశ్రామిక పనితీరులలో మానవ వనరుల అభివృద్ధి, ఆఫ్రికా ఆధారిత తయారీ మరియు IPR/రెగ్యులేషన్స్/ఫార్మకపియా వంటి అంశాలపై చర్చలు దృష్టి సారించనున్నాయి.

సమావేశపు ప్రారంభ ప్రసంగం హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మంత్రి చేస్తారు మరియు సమావేశాన్ని ఉద్దేశించి విదేశాంగ రాజ్య మంత్రి కూడా ప్రసంగిస్తారు.

సమావేశములో ఆరోగ్య రంగములో వస్తున్న నూతన టెక్నాలజీ లను చూపించే ఒక ఇండస్ట్రీ ఎక్స్పోజిషన్ కూడా వుంటుంది.

న్యూ ఢిల్లీ
ఆగష్టు 30, 2016